# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :05 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 26-02-2025 | పేజీలు:4 వెల: 2.00


### ఓటర్ జాబితాలో అవకతవకలు.. ముగ్గురు అధికారులు సస్పెండ్

నేరేడుచర్ల, ఫిబ్రవరి 25 : ఓటర్ జాబితాలో అవకతవకలకు పాల్పడిన వ్యవహారంలో ముగ్గురు అధికారులు సస్పెండ్ అవగా.. మరో ఇద్దరు అధికారులను డీపీఓ కార్యాలయానికి అటాచ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందనాల్ పవార్ ఉత్తర్వులు జారీ చేశారు.సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్‌తోపాటు (చెన్నాయి పాలెం) క్రింద తండ గ్రామపంచాయతీ కార్యదర్శి బాల సైదులును సస్పెండ్ చేస్తూ అలాగే అక్కడ ప్రస్తుతం పనిచేస్తున్న గ్రామ కార్యదర్శి ప్రవీణ్‌తోపాటు గతంలో పనిచేసిన విజయలక్ష్మి, జయ్ సన్ రాజ్‌లను డిపిఓ ఆఫీసుకు అటాచ్ చేశారు.

సక్రమంగా ఎంపిక చేయలేదని..

మఠంపల్లి మండలం కింది తండా గ్రామంలో ఓటర్ల జాబితాలో అధికారులు వార్డుల సక్రమంగా ఎంపిక చేయలేదని.. అలాగే పై తండాకు సంబంధించిన 40 ఓట్లను కింది తండా గ్రామంలో చేర్చారని.. కింది తండా గ్రామానికి చెందిన భూక్య బాబురావు నాయక్ ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో ఓటర్ల జాబితాను పరిశీలించాలనీ ఉన్నతాధికారులు మండలాధికారులను

## త్వరలోనే ఎస్సీ వర్గీకరణ చట్టం తేబోతున్నాం!



హైదరాబాద్,త్వరలోనే ఎస్సీ వర్గీకరణ చట్టం తేబోతున్నాం అని, వర్గీకరణలో ఎవరి వాట వాళ్లకు అందుతుందని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. సుప్రీంకోర్టు కోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే సభలో అమలుకు నిర్ణయం తీసుకోవడం మాములు విషయం కాదని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశంసించారు.మార్చి 3న రవీంద్ర భారతిలో మాదిగల కృతజ్ఞత సభ ఉంటుందని మంత్రి దామోదర తెలిపారు. బేగంపేటలోని హోటల్ హరిత ప్లాజాలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. ఈ సభకు మంత్రి దామోదర, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎమ్మెల్యే వీరేశం హాజరయ్యారు.ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరులైన వారికి మంత్రి దామోదర రాజనర్సింహ నివాళులు అర్పించారు. వర్గీకరణలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యుల కాళ్లను మంత్రి కడిగారు. ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాలకు ఐదు లక్షల ఆర్థిక సాయం అందించనున్న తెలిపారు. మంత్రి దామోదర మాట్లాడుతూ%ౌ% 'వర్గీకరణ ఉద్యమం అసహనం, అభద్రతల నుండి వచ్చింది. పోరాటం ఎవరికి వ్యతిరేకం కాదు . వర్గీకరణ కోసం ప్రాణాలు అర్పించిన వారి త్యాగం జాతికి కనువిప్పు. ఉప కులాల అందరికీ న్యాయం జరగాలి.

సుప్రీంకోర్టు కోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే సభలో అమలుకు నిర్ణయం తీసుకోవడం మాములు విషయం కాదు. ఆ నిబద్ధత సీఎం రేవంత్ రెడ్డికి ఉంది. ఎవరు ఎన్ని వంకలు పెట్టినా.. ఏక సభ కమిషన్ అద్భుతమైన నివేదిక ఇచ్చింది. 52 లక్షల జనాభా ఉంటే.. 33 కులాలు ముట్టుకోలేదు. త్వరలోనే వర్గీకరణ చట్టం తేబోతున్నాం. వర్గీకరణలో ఎవరి వాట వాళ్ళకు అందుతుంది. అందుకు రేవంత్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. అబద్ధాలు, మోసం ఎక్కువ కాలం పని చేయవు' అని అన్నారు.అమరవీరుల వల్లనే మాదిగల వర్గీకరణ సాధ్యమైందని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అందరం అండగా ఉండాలన్నారు. 30 ఏండ్లుగా ఎదురుచూస్తున్న వారి కల నిజం అవుతుందని, అమరవీరుల స్మారకం ఏర్పాటు చేయాలని మోత్కుపల్లి చెప్పుకొచ్చారు. మాదిగ, అనుబంధ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సంస్మరణ సభ జరిగింది. కాలే యాదయ్య, తోట లక్ష్మీ కాంతారావు, డాక్టర్ ఏ చంద్రశేఖర్, మాజీ శాసనసభ్యులు సంపత్ కుమార్, మాజీ ఎంపీ పసునూరు దయాకర్ సహా మాదిగ, మాదిగ అనుబంధ కులాల ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్నోఏళ్ల కల నెరవేరబోతున్న వేళ..మార్చి 1 నుంచే కొత్త రేషన్‌కార్డులు

హైదరాబాద్,ఫిబ్రవరి25: ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్తను అందించింది. గత పదేళ్లకు పైగా అన్ని అర్హతలు ఉన్న తెల్లరేషన్‌కార్డు లేకపోవడంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్- 285, వికారాబాద్ జిల్లా- 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా- 15 వేలు, నారాయణపేట జిల్లా- 12 వేలు, వనపర్తి జిల్లా- 6 వేలు, మహబూబ్‌నగర్ జిల్లా- 13 వేలు, గద్వాల్ జిల్లా- 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా- 6 వేలు, రంగారెడ్డి జిల్లా- 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరుకాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ



అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. మరోసారి ఈ ప్రక్రియ చేపట్టి మరికొన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ప్రజాపాలన, గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. తాజాగా మీ సేవా కేంద్రాల ద్వారా కూడా అప్లికేషన్లు తీసుకుంటున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులకు నూతన కార్డులను మంజూరు చేయనున్నారు.

## నమ్మి ఓట్లేస్తే ప్రజలు, రైతులకు రేవంత్‌రెడ్డి చుక్కలు



వరంగల్,ఫిబ్రవరి25: కాంగ్రెస్ బూటకపు మాటలను నమ్మి ఓట్లేసి గెలిపిస్తే ప్రజలకు రేవంత్‌రెడ్డి చుక్కలు చూపిస్తున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. ప్రజలు, రైతుల కష్టాలు పట్టించుకునే స్థితిలో అటు బీజేపీగానీ, ఇటు కాంగ్రెస్ గానీ లేదని ఆయన ఆరోపించారు. జిల్లాలోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను దయాకర్‌రావుతో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు మిర్చి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. అబద్ధాలు చెప్పి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిందని ధ్వజమెత్తారు. బోగస్ మాటలు మాట్లాడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి.. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకో, అబద్ధాలు మాట్లాడడం మానుకో అని హెచ్చరించారు. రైతు బంధు ఇవ్వలేదు, రుణమాఫీ పూర్తి చేయకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. యూరియా కోసం రైతులు చెప్పులు లైన్లలో పెట్టుకుంటున్నారని విమర్శించారు. మిర్చి రైతును ఆదుకోవాలి, క్వింటాకు 25 వేల మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి నష్టపోయామని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మిర్చి రైతులను ఆదుకోవాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు రాజుల్లాగా బతికారని గుర్తు చేశారు. రైతులను అన్ని విధాలా ఆదుకున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అని ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు.

## మేం మూడు స్థానాల్లో గెలుస్తున్నాం: కిషన్ రెడ్డి

హైదరాబాద్,తెలంగాణ అభివృద్ధికి బీజేపీకి ఓటు వేయాలని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాము మూడు స్థానాల్లో గెలుస్తున్నాం అని ధీమా వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి మాటను తెలంగాణ ప్రజలు వినాలని, అయన పనితీరు ఆధారంగానే ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు. తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు సీఎం మాపై విమర్శలు చేస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాట్లాడినట్టు.. ఇప్పుడు మాట్లాడితే ఓట్లు పడతాయని సీఎం అనుకుంటున్నాడని విమర్శించారు. కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదని కిషన్ రెడ్డి చెప్పారు.బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ 'కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదు. కాంగ్రెస్ పార్టీకి పాలసీ ఉంటే.. ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గానీ, ఆ పార్టీ మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కులగణన ఎందుకు చేయడం లేదు. రేవంత్ రెడ్డి మాటను తెలంగాణ ప్రజలు వినాలి, అయన పనితీరు ఆధారంగానే ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నా. దొంగనే.. దొంగ దొంగ అన్నట్టు ఉంది రేవంత్ వ్యవహారం. తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు మాపై విమర్శలు చేస్తున్నారు. చేతనైతే సీఎంగా పని చెయ్యి.. అనవసరంగా బురద చల్లకు. రీజనల్ రింగ్ రోడ్డు కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్ట్.. మధ్యలో నివేంది రేవంత్. అసెంబ్లీ ఎన్నికల్లో మాట్లాడినట్టు ఇప్పుడు



మాట్లాడితే ఓట్లు పడతాయి అని అనుకుంటున్నాడు' అని అన్నారు.'బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సీఎం జైల్లో పెడతా అన్నాడు.. ఒక్క మంత్రి మీద, కేసీఆర్ కుటుంబం మీద చర్య తీసుకోలేదు. నీచ స్థాయికి దిగజారి మాట్లాడుతున్నారు రేవంత్. నేనే పెద్ద హీరో అన్నట్టు రేవంత్ మాట్లాడుతున్నారు. బీసీలకు న్యాయం జరగాలి అని, బీసీ రిజర్వేషన్లను పెంచాలి. కాంగ్రెస్ పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదు.. కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచింది. తెలంగాణ అభివృద్ధికి బీజేపీకి ఓటు వేయాలి. మేము పోరాటం చేశాము కాబట్టే మూడు స్థానాల్లో పోటీ చేస్తున్నాం, మూడు స్థానాల్లో గెలుస్తున్నాం' అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## క్షేమంగా తిరిగి తీసుకురావడానికి సర్వశక్తులా ప్రయత్నిస్తున్నాం..

హైదరాబాద్,ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం చోటు చేసుకుని మూడు రోజులు గడుస్తుంది. టన్నెల్‌లో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీపై ఇంకా క్లారిటీ లేదు. రెస్క్యూ టీమ్స్ పలుమార్లు టన్నెల్‌లోకి వెళ్లి ముందుకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో తిరిగి వచ్చాయి.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రెస్క్యూ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. టన్నెల్?లో చిక్కుకున్న వారిని క్షేమంగా తిరిగి తీసుకురావడానికి సర్వ శక్తులా ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో అత్యంత నిపుణులైన 10 ఏజెన్సీలు ఈ రెస్క్యూలో పనిచేస్తున్నాయి.. ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, జియాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ అన్నీ కలిసి పనిచేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు.ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.. ప్రమాదం జరిగిన వెంటనే వేగంగా స్పందించామని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదాల్లో రెస్క్యూ ఆపరేషన్స్ చేసే అనుభవం ఉన్న వాళ్ళను కూడా ఆహ్వానిస్తున్నాం.. మేము ఇంత చేస్తుంటే.. కొందరు చిల్లర రాజకీయం చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. కాళేశ్వరంలో ఏడుగురు చనిపోతే మేము మాట్లాడలేదు.. శ్రీశైలం పవర్ ప్లాంట్ లో కూడా ఎనిమిది మంది చనిపోతే కూడా ఏనాడు మాట్లాడలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన



ప్రమాదం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు.దేశంలోనే గొప్ప ప్రాజెక్టు ఇది.. 45 కి.మీలలో 30 కి.మీ పూర్తి అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు మినిమం సెన్స్ లేకుండా మాట్లాడుతున్నాయి.. ప్రాజెక్ట్ పూర్తి ఐతే నల్గొండ జిల్లాలో లక్షల ఎకరాలకు నీరు అందుతుంది.. ఫ్లోరైడ్ బాధ తొలుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 10 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ పనులు నిలిపివేశారని మంత్రి ఆరోపించారు. మరోవైపు.. టన్నెల్‌లో చిక్కుకున్న వారి ప్రాణాలు కాపాడటానికి సర్వ శక్తులా కృషి చేస్తున్నాం..

## ఎండాకాలం రాకముందే హైదరాబాద్‌లో నీటి ఎద్దడి..



హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్ నగరంలో ఏ ఒక్కరోజు కూడా నీటి కష్టల్లేవు. కానీ ఇవాళ ఎండాకాలం రాకముందే.. నీళ్ల కష్టాలు మొదలయ్యాయని హరీశ్‌రావు ప్రకటించారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే హైదరాబాద్‌లో జరిగే కష్టాలు మొలయ్యాయని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. వేసవి రాకముందే బోర్లు ఎండిపోతున్నాయి. ప్రజలు డబ్బులు పెట్టి వాటర్ ట్యాంకర్లు తెప్పించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇంతకు ముందెప్పుడూ హైదరా బాద్‌లో ఇలాంటి సంక్షోభం రాలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదికే పరిస్థితి విషమించింది. దేశంలోనే భూగర్భ జలాలు భారీగా క్షీణించిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచింది.సామాన్యులు నీటి ట్యాంకర్ల కోసం భారీగా డబ్బులు ఖర్చు చేయవలసి వస్తోందని హరీశ్‌రావు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని ఊదరగొట్టుకోవడం సిగ్గుచేటు.బీఆర్ఎస్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించాం.మిషన్ కాకతీయతో చెరువుల ను పునరుద్ధరించాం.ఎండాకాలంలో కూడా చెరువులు మత్త, దుంకిన. కాంగ్రెస్ పాలలో చెరువులు ఎండిపోతున్నాయి. నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుం టే కా ంగ్రెస్ ప్రభుత్వం ప్రచారంలో మునిగిపోయింది.పాలనపై శ్రద్ధ పెట్టకుండా రాజకీయ కక్ష సాధింపు చర్యలలో దాదాపు ఉన్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## ఏపీలో ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్‌సీపీనే: సుబ్రహ్మణ్య స్వామి

న్యూఢిల్లీ,ఏపీలో ప్రధాన ప్రతిపక్ష హోదా వైఎస్సార్‌సీపీకే దక్కాలని బీజేపీ ఫైర్‌బ్రాండ్, ప్రముఖ లాయర్ సుబ్రహ్మణ్య స్వామి అంటున్నారు. ఇటీవల తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా జరిగిన హింసపై ఆయన కోర్టుకెక్కారు. ఏపీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే మీడియాకు వెల్లడించారు."తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా దురదృష్టకరమైన సంఘటన జరిగింది. చాలామందిని భయపెట్టి దాడులు చేశారు. ఎన్నికల సమయంలో హింసను నివారించేందుకు తీవ్రమైన చర్యలు తీసుకోవాలి అని పిల్ వేశా. నేను వేసిన పిల్ మార్చి 12వ తేదీన విచారణకు వస్తుంది" అని మీడియాకు తెలిపారాయన. తిరుపతి ఘటనలో కేవలం ఎఫ్ఐఆర్ మాత్రమే వేశారని, ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారాయన. ఈ విషయంపై కోర్టు చర్యలు తీసుకుంటే.. దేశవ్యాప్తంగా ఇదొక చట్టంగా మారుతుంది అని సుబ్రహ్మణ్య స్వామి అభిప్రాయడ్డారు.

ప్రధాన ప్రతిపక్ష హోదా వైఎస్సార్‌సీపీదే

ఏపీలో ప్రతిపక్షంలో ఒక్క వైఎస్సార్‌సీపీనే ఉంది. కాబట్టి ఆ పార్టీకి ప్రధాన ప్రతిపక్షహోదా ఇవ్వడంలో ఎలాంటి తప్పులేదు. అసెంబ్లీలో తక్కువ మంది ఎమ్మెల్యేలు ఉన్నా వైఎస్సార్‌సీపీకి ఆ హోదా దక్కాల్సిందే అని స్పష్టం



చేశారాయన. ఈ క్రమంలో ఆయన మరికొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

-తిరుపతి లడ్డూ అంశం ముగిసిపోయింది. కల్తీలాంటి అంశాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. తిరుపతి లడ్డూను కల్తీ చేయాలని నిజమైన భక్తులు ఎవరూ అనుకోరు. -మంచి విషయం ఎవరు చెప్పినా పార్టీలకతీతంగా అంగీకరించాలి. నా నిర్ణయాలను పార్టీ ఎన్నడూ

## "దక్షిణాదిపై కేంద్రం కత్తి".. డీలిమిటేషన్, హిందీపై స్టాలిన్ ఫైర్..



తమిళనాడు : తమిళనాడు ప్రభుత్వం, డీఎంకే పార్టీ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. జాతీయ విద్యా విధానంలో(ఎన్ఈపీ) భాగంగా తమ రాష్ట్రంపై బలవంతంగా "హిందీ"ని రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదే కాకుండా వచ్చే ఏడాది పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ కసరత్తు జరుగనుండటంతో తమిళనాడుతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపీ స్థానాల సంఖ్య తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా, ఈ రెండు అంశాలు డీఎంకే, బీజేపీ మధ్య చిచ్చు పెట్టాయి. వీటితో పాటు ప్రభుత్వ ఆధ్వర్యంలోని యూనివర్సిటీల్లో వైస్ ఛాన్సలర్ల నియామకంపై ఘర్షణకు దారి తీసింది.జనాభా ఆధారంగా చేపట్టే డీలిమిటేషన్ అంశంపై చర్చించడానికి మంగళవారం ఎంకే స్టాలిన్ అఖిల పక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇది అన్నిరంగాల్లో ముందున్న, జనాభా నియంత్రణ సాధించిన తమ రాష్ట్రానికి దెబ్బగా పేర్కొన్నారు. పార్లమెంట్‌లో తమిళనాడు గొంతును నిలిపేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ సమస్య "దక్షిణాది రాష్ట్రాలపై కత్తి వేలాడుతుంది" అని అన్నారు. ఇది కేవలం సీట్ల సంఖ్య గురించి మాత్రమే కాదని, మన హక్కులు గురించి అని స్టాలిన్ అన్నారు.డీలిమిటేషన్ కసరత్తులో తమిళనాడు జనాభా స్థాయిని నియంత్రించినప్పటికీ, కేవలం రెండు సీట్లు మాత్రమే పొందవచ్చు, అంటే ఇప్పుడున్న 39 లోక్‌సభ స్థానాలు 41కి పెరిగే అవకాశం ఉంది. స్టాలిన్ చెబుతున్న దాని ప్రకారం,ఈ సంఖ్య 8కి తగ్గే అవకాశం కూడా ఉంది. ఒక వేళ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే, లోక్‌సభ సీట్ల సంఖ్య 543 నుంచి 750కి పెరుగుతుంది. ముఖ్యంగా బీజేపీకి గట్టి పట్టు ఉన్న ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా ఆధారంగా సీట్లు పెరిగే అవకాశం ఉందనేది ప్రతిపక్షాల వాదన, ఉత్తర్ ప్రదేశ్‌లో ఏకంగా 60 శాతం సీట్లు అంటే, ఇప్పుడున్న 80 సీట్లు, 126కి పెరిగే అవకాశం ఉంది.

## రెండేళ్లు పూర్తి చేసుకన్న రాష్ట్ర గవర్నర్

అమరావతి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన గవర్నర్‌గా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ రెండేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్నారు. 2023 ఫిబ్రవరి 24న ఆయన ఎపి గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడలోని రాజ్‌భవన్‌లో ఆయన చేత ఆనాటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో పాటు ప్రతిపక్షనేత చంద్రబాబు, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఏపీకి మూడో గవర్నర్‌గా సయ్యద్ అబ్దుల్ నజీర్ బాధ్యతలు చేపట్టారు. కర్ణాటకకు చెందిన అబ్దుల్ నజీర్.. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేయకుండానే.. దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రమోట్ అయిన మూడో న్యాయమూర్తిగా నజీర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. 2023 జనవరిలో పదవీ విరమణ చేసిన ఆయన ఫిబ్రవరి మాసాంతానికి ఒక రాష్ట్ర గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేయటం విశేషం. ఆనాటి ఎపి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ స్థానంలో జస్టిస్ అబ్దుల్ నజీర్ నియమితులయ్యారు. అప్పటి వరకు రాష్ట్ర గవర్నర్‌గా కొనసాగిన బిశ్వ భూషణ్ హరిచందన్ ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా నియమితులు కావడంతో నజీర్ ప్రమాణం చేశారు. గత రెండేళ్లుగా నజీ÷– వివాద రహితుడిగా పేరు సంపాదించుకున్నారు. ప్రబుత్వ కార్యక్రమాల్లో ఏనాడూ తలదూర్చలేదు. అనేక రాష్ట్రాల్లో గవర్నర్లపైవిమర్శలు వస్తున్న క్రమంలో ఇక్కడ మాత్రం నజీర్ ప్రశాంతంగా ఉంటూ...తన విధుల్లో నిమగ్నమయ్యారు. 1958 జనవరి 5న కర్ణాటకలోని బెలువాయిలో జన్మించిన అబ్దుల్ నజీర్.. మంగళూరులో న్యాయవిద్యను అభ్యసించారు. 1983లో కర్ణాటక ఉన్నత న్యాయస్థానంలో అడ్వకేట్ గా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. 2003 మే నెలలో కర్ణాటక హైకోర్టు అడిషనల్ న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ తర్వాత అదే హైకోర్టులో పర్మినెంట్ న్యాయమూర్తిగా అవకాశం చేజిక్కించుకున్నారు. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తూనే 2017 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు పదోన్నతి లభించింది. అలా సుప్రీంలో పదవీవిరమణ పొందాక నేరుగా ఎపి గవర్నర్‌గా నియమితులయ్యారు. రెండేళ్ల పూర్తి చేసుకున్న గవర్నర్ నజీ÷–కు సిఎం చంద్రబాబు సహా అంతా అభినందనలు తెలిపారు.

షెడ్యూల్ వచ్చేసింది

## ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. తెలంగాణలో ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. మార్చి 29 నాటికి ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. తెలంగాణలో పదవీకాలం ముగిసే వారిలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, సత్యవతి రాథోడ్?లు బీఆర్?ఎస్? నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎగ్గె మల్లేశం మాత్రం కొద్ది నెలల క్రితమే బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. మీర్జా సహన్ ఎమ్?ఐఎమ్? నుంచి ఎమ్మెల్సీలుగా ఉన్నారు. తాజా రాజకీయ పరిణామాలు, ఎమ్మెల్యేల సంఖ్య బలాన్ని పరిశీలిస్తే ఈ ఎన్నికల్లో నాలుగు సీట్లను అధికార కాంగ్రెస్, ఒక స్థానాన్ని ప్రతిపక్ష బీఆర్‌ఎస్ దక్కించుకునే అవకాశం ఉంది. తెలంగాణలోనూ ఐదుగురు ఎమ్మెల్సీలు పదవీ కాలం ముగుస్తోంది. మహమ్మూద్ ఆలీ, సత్యావతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, యగ్గే మల్లేశం, మీర్జా రియాజుల్ హస్సేన్ పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. వీరిలో నలుగురు బీఆర్‌ఎస్ కు చెందిన వారు.. ఒకరు మజ్లిస్ కు చెందిన వారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు దక్కనున్నాయి. ప్రస్తుతం అసెంబ్లీలో బలా బలాల ఆధారంగా కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. ఒక సీటును మజ్లిస్ సాయంతో గెలుచుకోవచ్చు. అంటే బీఆర్‌ఎస్ ఒక్క సీటు లభిస్తుంది. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడం ఆ పార్టీకి మైనస్. మజ్లిస్ కు కాంగ్రెస్ పార్టీ ఓ సీటు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. అద్దంకి దయాకర్ , జీవన్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, నీలం మధు ముదిరాజ్, బస్వరాజ్ సారయ్య పేర్లు ప్రచారంలో ఉన్నాయి. బీఆర్‌ఎస్ తరపున ఎవరికి చాన్సిస్తారన్న దానిపై ఇంకా ఆ పార్టీలో ఎలాంటి చర్చ జరగడం లేదు. కేసీఆర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు కూటమికే దక్కనున్నాయి. యనమల, జంగా కృష్ణమూర్తి , డి.రామారావు, పి.అశోక్‌బాబు, తిరుమలనాయుడు పదవీకాలం మ్మ్నుగుస్తోంది. వీరిలో ఒక్క జంగా కృష్ణమూర్తి తప్ప అందరూ టీడీపీకి చెందిన వారే. అయితే జంగా కృష్ణమూర్తి కూడా ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. ఐదుగురు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్సీల పదవి కాలం ముగుస్తోంది. ఇప్పుడు ఐదు ఎమ్మెల్సీ సీట్లు కూటమికే దక్కనున్నాయి. ఐదు సీట్లలో ఒకటి జనసేన పార్టీకి ఇంతకు ముందే ఖరారు చేశారు. జనసేన ప్రధాన కార్యదర్శి, పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు ఈ ఎమ్మెల్సీ సీటును ప్రకటించారు. తర్వాత ఆయనను మంత్రి వర్గంలోకి కూడా తీసుకోనున్నారు. బీజేపీకి ఏమైనా ఎమ్మెల్సీ సీట్లను కేటాయిస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ఇటీవల రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి రాజ్యసభ సీటును బీజేపీకి కేటాయించే అవకాశం ఉంటే.. మిగిలిన నాలుగు ఎమ్మెల్సీ సీట్లను తెలుగుదేశం పార్టీ నాయకులకు కేటాయించే అవకాశం ఉంది.

## తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

హైదరాబాద్,మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన ఘటనలో భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్? రావు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. దీంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగడానికి నాసిరకమైన నిర్మాణంతో పాటు సరైన డిజైన్ లేకపోవడమే కారణమంటూ భూపాలపల్లికి చెందిన రాజలింగమూర్తి భూపాలపల్లి లోయర్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని లోయర్ కోర్టు కొట్టివేయడంతో జిల్లా న్యాయస్థానంలో రాజలింగమూర్తి క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. రాజలింగమూర్తి పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్?రావుతో కలిపి ఆరుగురికి నోటీసులను జారీ చేసింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జిల్లా కోర్టుకు పరిధి లేకున్నా పిటిషన్‌ను విచారణకు స్వీకరించిందని సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులకు ఇది విరుద్ధమని కేసీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గత విచారణ సందర్భంగా జిల్లా కోర్టు ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది. ఫిర్యాదుదారు రాజలింగమూర్తి గత వారం హత్యకు గురయ్యాడు. విచారణ సందర్భంగా ఈ విషయం హైకోర్టులో ప్రస్తావనకు వచ్చింది. జిల్లా కోర్టులో ఫిర్యాదు చేసిన వ్యక్తి మృతి చెందిన తర్వాత ఇక ఆ పిటిషన్‌ను ఎలా విచారిస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఫిర్యాదుదారు మృతి చెందినా పిటిషన్‌ను విచారించొచ్చని వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పును చదివి వినిపించారు. మేడిగడ్డ బ్యారేజీ వల్ల లక్షా 30వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందన్న విషయాన్ని ఫిర్యాదుదారు తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పీపీ వాదించారు.

# పట్టభద్రుల్లో మైనారిటీ ఓట్లే కీలకమా?

హైదరాబాద్,ప్రస్తుతం జరుగబోతున్న కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల నమోదు కోసం చివరి వరకు ఇచ్చిన అవకాశంలో మొత్తం 3 లక్షల 80 వేల పైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఇందులో దాదాపు 50 నుండి 60 వేల వరకు మైనారిటీ ఓట్లు ఉన్నాయని ఓటరు లిస్టులు చెబుతున్నాయి. త్వరలో జరగబోయే ఎన్నికలలో వీరు కీలకం కాబోతున్నారని కొన్ని సర్వే లెక్కల ద్వారా తెలుస్తుంది. ఈ మధ్య మైనారిటీ వర్గ విద్యావంతుల టిం కరీంనగర్ ఎంఎల్‌సి నియోజకవర్గంలోకి వచ్చే అన్ని జిల్లాలలోని యువత, అధ్యాపకుల శాంపిల్ సర్వే, మైనారిటీ వర్గ పెద్దలు, విద్యార్థులు అభిప్రాయాల ద్వారా జరిపిన కొన్ని విశ్లేషనల్లో తేలిన విషయం వలన చివరికి మైనారిటీ ఓట్లు గెలుపోటములను తారుమారు చేయబోతున్నారు.ఈ నియోజక వర్గ పరిధిలో మొత్తం నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో 13 నూతన జిల్లాలున్నాయి. ఇందులో ముస్లిం ప్రాబల్యం ఉన్న కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, బైంసా, బోధన్, జగిత్యాల, కోరుట్ల లాంటి పట్టణాల్లోని యువత ప్రభావం చూపనుంది. ప్రస్తుతం పట్టభద్రుల ఎంఎల్‌సి కోసం పోటీపడుతున్నది మొత్తం 56 మంది. అయితే ఇందులో నలుగురే చివరి వరకు పోటీలో ఉండవచ్చు. అయితే ముస్లిం వర్గం సెక్యులర్ పార్టీలకు, సెక్యులర్ వ్యక్తులకే మద్దతిస్తాయి. కాబట్టి ప్రతిసారి దాదాపు కాంగ్రెస్ పార్టీకు, బిఆర్‌ఎస్ పార్టీకే మద్దతుగా నిలిచాయి. ఈసారి వీరు ఏవరికి మద్దతిస్తారనేది సాధారణ జనాలకు అంతుపట్టడం లేదు. పోటీలో ఉన్న ముఖ్యనాయకులు సైతం వీరి నాడీపట్టలేకపోతున్నారు. కొందరు తమకే అనుకూలంగా ఉంటారని భావిస్తున్నప్పటికీ చివరికి వారి అంచనాలు తారుమారయ్యే సందర్భాలున్నాయి.వాటిని ఒకసారి పరిశీలించినట్లయితే ఈసారి బిఆర్‌ఎస్ పార్టీ తరపున అభ్యర్థిని ప్రకటించక పోవడంతో కాంగ్రెస్‌కు మద్దతుగా ఉంటారని అనుకుంటే అది ఈసారికి మాత్రం అనుమానంగానే ఉంది. దీనికి కారణం కొన్ని అంశాలు ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా ముస్లిం వర్గం నుండే స్వతంత్ర అభ్యర్థి పోటీలో ఉండి సాధ్యమైనంత వరకు ఓట్లకోసం ప్రయత్నం నడుస్తుంది. గెలవకున్నా సరే ఓట్లు మాత్రం తప్పకుండా చీలిపోతాయి. దీనితో పాటు బిఆర్‌ఎస్ పార్టీ మాజీ మేయర్ రవీందర్ సింగ్‌కి కూడా మైనారిటీ ఓట్లు పడనున్నాయి. తాను చేసిన సేవా కార్యక్రమాల వలన కొందరు ప్రజలు, బిఆర్‌ఎస్ పార్టీలోని మైనారిటీ వర్గం ఈయనకు అనుకూలంగా ఉంది. ఇలా మైనారిటీ ఓట్లు చీలుతుండడంతో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి కొంతమేరకు నష్టమే జరుగుతుంది. మరొక విషయమేమంటే కాంగ్రెస్ పార్టీ పెద్దలు, మంత్రులు చొరవ తీసుకొని మైనారిటీ నాయకులతో ఎన్నో సభలు నిర్వహిస్తున్నప్పటికీ అసలు గ్రాడ్యుయేట్ ఓటర్లు, విద్యావంతులు కాకుండా పార్టీ కార్యకర్తలతో సభలు నిర్వహిస్తున్నామనే విషయాన్ని గ్రహించలేకపోతున్నారు.దీనికితోడు కాంగ్రెస్ అభ్యర్థికి ముందునుండి మైనారిటి వర్గ నాయకులతో పెద్దగా పరిచయాలు లేకపోవడంతో అనుకున్నంత శాతం ఓట్లు రాకపోవచ్చని అంచనా! ఈ కారణాలతో 30 నుండి 40 వేల ఓట్ల ప్రభావంతో గెలుపోటమి తారుమారు కావచ్చు! ఆదే సందర్భంలో ఆల్ ఇండియా పార్టీ తరపున పోటిలో ఉన్న బిఆర్‌ఎస్ నాయకుడు రవీందర్ సింగ్‌కు మైనారిటీ ఓట్లు అధిక శాతం వచ్చినట్లైతే సింగ్



గెలిచే అవకాశాలు కూడా పెరిగిపోతాయి. దీనికి తోడు రవీందర్ సింగ్ మరో వర్గం ఓట్ల కోసం మరికొంత కష్టపడాల్సి ఉంటుంది. ఇలా వీరిద్దరికి కాకుండా మైనారిటీ ఓట్లు స్వతంత్రంగా నిలబడ్డ ముస్లిం అభ్యర్థికి పడతాయని చాలా మంది నమ్ముతున్నప్పటికీ వాస్తవంగా తేలిన విషయమేమంటే ఆయనకు కూడా మొత్తం ఓట్లు పడవు.గెలిచే అవకాశం లేదని, ఓటు వృథా చేయవద్దని కొందరు ముఖ్య మైనారిటీ నాయకులు హితబోధతో ముస్లిం అభ్యర్థికి మొత్తం ఓట్లు రాలేని పరిస్థితి నెలకొంది. ఓట్లు వేసేది విద్యావంతులు, పట్టభద్రులు కావున చాలా తెలివిగా ఆలోచించి గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థి వైపే చివరకు మొగ్గు చూపుతారని తెలుస్తుంది. బిసి అభ్యర్థుల తరపున ముగ్గురు నలుగురు బలమైన అభ్యర్థులు పోటీలో ఉండడం వలన బిసి వర్గం ఓట్లు ఖచ్చితంగా ఒకే అభ్యర్థికి రావడం కష్టమే! ఇందులో ఒక అభ్యర్థి బహుజన సమాజ్ పార్టీ తరపున గట్టి ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఈ వర్గ అభ్యర్థులు మైనారిటీ ఓట్ల మీద ధ్యాస పెట్టలేకపోతున్నారు. ఇలా ప్రధాన పోటీదారులు ప్రణాళిక లేకుండ, ఓట్లను పొందలేక గెలిచే అవకాశం ఉన్నవారు కూడా ఓటమి చవిచూడవచ్చు! దాదాపు 50 వేల పైన అధిక సంఖ్యలో ఉన్న మైనారిటీ ఓట్లు ఒకే అభ్యర్థికి వచ్చినట్లైతే వంద శాతం విజయాన్ని ముద్దాడవచ్చు. ఈ లెక్కను పసిగట్టలేని సదరు అభ్యర్థులు మైనారిటీ ఓట్లను రాబట్టడంలో ఇప్పటి వరకైతే సఫలం కాలేదనే చెప్పాలి.అందరూ పైపైనే ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి లేదా మాజీ మేయర్ సింగ్ గట్టి ప్రయత్నం చేస్తే అధిక శాతం మైనారిటీలు ఒకే వైపు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ వీరెవరూ ఆ ప్రయత్నాలు చేయడం లేదు. ప్రభుత్వాన్ని పాలిస్తుంది కాంగ్రెస్ పార్టీయే కాబట్టి వీరి ఓట్లు కాంగ్రెస్‌కు అనుకూలంగా మలుచుకునే అవకాశం ఎక్కువగా ఉన్నప్పటికీ మాజీ మేయర్ రవీందర్ సింగ్‌కి కూడా కాంగ్రెస్ అభ్యర్థి నూతనంగా రాజకీయాల్లో అడుగుపెడుతున్నారు. కావున ఈ విషయంపై దృష్టి పెట్టలేకపోతున్నారు. మైనారిటీ శాఖ మంత్రి లేకపోవడం కూడా కొంతమేరకు కారణం కావచ్చు. మరొక విచిత్రమేమంటే చాలా చోట్ల సభలలో పార్టీలకు సంబంధించిన మైనారిటీ కార్యకర్తలు తరలివస్తుంటే ఎవరికి వారు పక్కా గెలుస్తామని ధీమాలో ఉన్నారు. కాని నిజమైన పట్టభద్రులు ఆ సభలలో లేరనేది గుర్తించలేకపోతున్నారు. మైనారిటీ వర్గంలోని విద్యావంతులతో, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ముఖ్య నాయకులను ఒప్పించే ప్రయత్నం చేయగలిగితే ప్రధాన పోటీదారులకు ఫలితం ఉంటుంది.

# రాజాసింగ్‌ని టార్గెట్ చేసిందెవరంటే?



హైదరాబాద్, తెలంగాణ బీజేపీలో ఎమ్మెల్యే రాజాసింగ్ చేస్తున్న తిరుగుబాటు దేనికి సంకేతం? ఇంతకు రాజాసింగ్ చేస్తున్న తిరుగుబాటు ఎవరి మీద..? బయటకు కనిపిస్తున్నది రాజసింగ్ తిరుగుబాటు ఒక్కటే.. పార్టీలో కనిపించని తిరుగుబాట్లు చేస్తున్న నేతలు ఇంకా ఉన్నారా? అదటుంచితే.. రాజాసింగ్ ఉన్న ఒక్కటే లేకున్నా ఒక్కటేనని పార్టీ భావిస్తుందా..? అందులో భాగంగానే పూర్తి స్థాయిలో రాజాసింగ్ ను డియాక్టివేట్ చేసే పనిలో రాష్ట్ర నాయకత్వం ఉందా..? అందుకేపెద్ద తలకాయల చేస్తున్న చిల్లర రాజకీయాలకు దూరంగా ఉంటానని రాజాసింగ్ ప్రకటించారా..? ఇంతకు బీజేపీలో చిల్లర రాజకీయాలు చేస్తున్న పెద్ద తలకాయలు ఎవరు..?

### రాజాసింగ్ వైఖరిపై లబోదిబో మంటున్న బీజేపీ వర్గాలు

గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కాంట్రవర్సీ స్టేట్‌మెంట్లతో రాష్ట్ర బీజేపీ ప్రతిష్టని మరింత మసకబారుస్తున్నారని ఆ పార్టీ వర్గాలు లబోదిబో మంటున్నాయి. రాజాసింగ్‌ను పార్టీ నుంచి తప్పించాలని చూస్తున్నారన్న అనుమానం వచ్చే లోపే ఆయన మరో బాంబ్ పేల్చేస్తున్నారు. పార్టీ కార్యకలాపాలకు రాజసింగ్ తనకి తానుగా దూరంగా ఉంటున్నారని అనుకునే లోపే ఆ బీజేపీ కార్యక్రమాలపై, రాష్ట్ర నాయకత్వ తీరుపై ఆయన దుమ్మెత్తి పోస్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకుంటూ బతికేస్తా అంటూనే ఆ పార్టీ నేతలపై విరుచుకుపడుతున్నారు. చిల్లర రాజకీయాలకు దూరంగా వెళ్లి నా హిందూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించుకుంటానని చెప్తూనే.. ఆ పార్టీ ఆ పార్టీ నాయకత్వం వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.

### తేలు కుట్టిన దొంగల్లా ఉండిపోతున్న రాష్ట్ర నాయకులు

ఉన్నది ఉన్నట్లు మాట్లాడితే ఉలిక్కి పడతారన్నట్టు రాజా సింగ్ చేస్తున్న విమర్శలకు సమాధానాలు చెప్పలేని పరిస్థితుల్లో రాష్ట్ర నాయకత్వం తేలు కుట్టిన దొంగలా మిగిలిపోతుంది. ప్రతిసారి రాజాసింగ్ సంధిస్తున్న ప్రశ్నలకు, చేస్తున్న విమర్శలకు సమాధానాలు చెప్పలేని రాష్ట్ర నేతలు రాజా సింగ్‌ను శత్రువులా చూస్తున్నారన్న టాక్ వినిపిస్తుంది. రాజాసింగ్ దూకుడుని అడ్డుకోలేకపోతున్న రాష్ట్ర నాయకత్వం ఆయనకు పార్టీ పరంగా పూర్తిస్థాయిలో చెక్ పెట్టేయాలనే యోచనలో ఉందంట. ఆ క్రమంలో రాజాసింగ్ పార్టీలో ఉన్నా లేకున్న ఒకటే అన్న భావనలో రాష్ట్ర నాయకత్వం ఉందనే అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి.

### ద్వేషపూరిత ప్రసంగాలు, మతపరమైన ప్రదర్శనలు తొలగింపు

గత కొన్ని రోజుల నుంచి రాజాసింగ్ సంస్థాగతంగా జరుగుతున్న పార్టీ వ్యవహారాలపై కూడా సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేస్తున్నారని.. అందుకే ఆయనకున్న సోషల్ మీడియా ఎకౌంట్లు కూడా నిషేధించారంటున్నారు. తాజాగా రాజాసింగ్ సోషల్ మీడియా ఖాతాపై మెటా నిషేధం విధించింది. ద్వేషపూరిత ప్రసంగాలు, మతపరమైన ప్రదర్శనలకు సంబంధించి ఆయన పోస్టు చేసిన వీడియోలను తొలగించింది. రాజాసింగ్ 2024వ సంవత్సరంలో ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాల్లో విద్వేష పూరిత ప్రసంగాలు చేశారని ఇండియా హేట్ ల్యాబ్ నివేదిక వెల్లడించింది.

### ఫేస్ బుక్ లో 495, వీడియోలు, యూట్యూబ్ లో 211వీడియోలు తొలగింపు

రాజాసింగ్ పాల్గొన్న రాజకీయ ర్యాలీలు, ఎన్నికల ప్రచార కార్యక్రమాలు, మతపరమైన ఊరేగింపులు, నిరసన ప్రదర్శనలు, జాతీయ వాద ర్యాలీల వీడియోలను అధ్యయనం చేసి అవి ద్వేషపూరితమైనవని నిర్ధారించింది. దీంతో బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్‌కు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలను ఐటీ దిగ్గజ సంస్థ మెటా తొలగించింది. ప్రమాదకరమైన వ్యక్తులు, సంస్థల ఖాతాలను మెటా స్తంభింప చేసి, వారి పోస్టులను తొలగిస్తుంటుంది. ఫేస్‌బుక్ లో రాజాసింగ్ కు చెందిన 495 ద్వేషపూరిత ప్రసంగ వీడియోలు, యూట్యూబ్‌లో 211 వీడియోలను మెటా తొలగించింది.

### పార్టీలోని పెద్ద తలకాయల పనే అంటున్న రాజాసింగ్

అయితే తనను,తన హిందుత్వవాదాన్ని ధైర్యంగా ఎదుర్కోలేకే పార్టీలో కొన్ని పెద్ద తలకాయలు తన సోషల్ మీడియా అకౌంట్లు రద్దు చేయించాయని రాజాసింగ్ ఆరోపిస్తున్నారు.ఆ క్రమంలో రాజా సింగ్ వర్సెస్ పార్టీ నాయకత్వం మధ్య పంచాయితీ మరింత పీక్ స్టేజ్ కి చేరిందనే చర్చ జోరుగా సాగుతోంది. అంతేకాదు పార్టీలో రాజాసింగ్ ను పక్కన పెట్టాలని చూస్తున్న ఆ పెద్ద తలకాయ లు ఎవరనేది ఇంట్రస్టింగ్ గా మారింది.అయితే రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై గత కొన్ని రోజుల నుంచి రాజాసింగ్ చేస్తున్న తిరుగుబాటుకు ప్రజల్లోనూ మద్దతు పెరుగుతోంది.అంతేకాదు ఇటు పార్టీ వర్గాల్లోనూ మద్దతు పెరుగుతు ఉడటంతో పార్టీలో ఇంకొందరు కూడా తిరుగుబాటుకు సిద్దమవుతున్నారా?

### బీజేపీలో హీట్ పెంచుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు

రాజాసింగ్ పంచాయితీ పార్టీలో సంస్థాగతంగా రచ్చ రేపుతుంటే, మరోపక్క పార్టీ సంస్థగత ఎన్నికలు, రాష్ట్ర పార్టీ అధ్యక్ష పదవి, ఎమ్మెల్సీ ఎన్నికలు బీజేపీలో మరింత హీట్ పెంచుతున్నాయి. ఒకవైపు పార్టీలో రాజాసింగ్ పంచాయితీని చక్కబెట్టలా..? సంస్థగత ఎన్నికలపై ఫోకస్ పెట్టాలా..? అధ్యక్ష రేసులో కొత్త పాత నేతల మధ్య నడుస్తున్న వార్‌ను చల్లార్చలా..? లేక జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుపై దృష్టి పెట్టాలా అనేదానిపై అధిష్టానం తర్జన భర్జన పడుతోందంట. అలా బీజేపీలో ఎవరి గోల వారిది అన్నట్లు తయారైతే.. బీజేపీలోకి వలస వచ్చి పదవుల్లో ఉన్న నేతలు తమ వాయిస్ గట్టిగా వినిపిస్తున్నారు.కొత్త నేతలు పదవులకు పనికిరారా, ప్రచారానికి మాత్రమే పనికొస్తారా..? ఎన్నికల్లో సర్వ శక్తులు ఒడ్డి గెలిచాక ఇలాంటి అవమానాలకు గురి చేయడం సరికాదని, అయా నేతల వర్గాలు బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఒకవైపు గెలిచామనే సంతృప్తి కన్నా పదవులకు అర్హులు కాదని నేతలు చేస్తున్న వాఖ్యలపై కొత్త నేతల అనుచరులు అసహనంతో కనిపిస్తున్నారు. ఎవరి అభిప్రాయాలు వారు చెప్పుకోవడం తప్పు కాదని.. అయితే సంస్థాగత వ్యవహారాలకు సంబంధించి బహిరంగంగా మాట్లాడమేంటని బీజేపీలో పుట్టి పెరిగిన నేతలపై ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు ఫైర్ అవుతున్నారు.

### రాజాసింగ్ చెప్తున్న ఆ పెద్ద తలకాయలు ఎవరు?

తాజాగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలు, ఆయా జిల్లాల ఇన్చార్జి లు, కొత్తగా ఎన్నికైన అధ్యక్షులతో సమావేశమైన బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సునీల్ బన్సల్ ఒక్కొక్కరికి గట్టిగానే ట్రీట్మెంట్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది. సంస్థాగత ఎన్నికలు, పార్టీలో జరుగుతున్న పరిణామాలు, నేతల మధ్య పెరుగుతున్న విభేదాలపై అసహనం వ్యక్తం చేశారంట. ఎవరికి ఎవరూ బాస్‌లు కాదు.. ఓవర్ కాన్ఫిడెన్స్‌తో పార్టీ లైన్ క్రాస్ చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని గట్టిగానే వార్నింగ్ ఇచ్చారంట. ఇదంతా చూస్తూ రాష్ట్ర కమల దళంలో జరుగుతున్న అంతర్గత, బహిరంగ కుమ్ములాటలకు అధిష్టానం ఇస్తున్న ట్రీట్మెంట్ లు ఏ మాత్రం

## ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

కరీంనగర్,ఎస్సీ వర్గీకరణ అంశంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో వివరించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అప్పుల వల్ల రాష్ట్రం ప్రతినెలా రూ.600 కోట్ల వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి తేదీన వేతనాలు ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా, కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఆయన పాలనలో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో నోటిఫికేషన్ల హామీలు ఇచ్చినా, అధికారంలో ఉన్నప్పుడు వాటిని అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేసినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్,మంచిర్యాలలో మాట్లాడిన సీఎం.. పీఎం మోదీ హైదరాబాద్ వచ్చి మందకృష్ణ మాదిగను కౌగిలించుకుంటారని, కానీ వర్గీకరణ మాత్రం చేయరని విమర్శించారు. తాము వర్గీకరణపై అసెంబ్లీ తీర్మానం చేసి ఆమోదింపజేశామని గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రోకు అనుమతి రాకుండా కేంద్రంపై కిషన్ రెడ్డి ఒత్తిడి తెచ్చారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకున్నారు, నాకు క్రెడిట్ వస్తదని తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. సట్టభద్రులు అండగా నిలబదండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తానని సిఎం అన్నారు. కేటీఆర్ ను అరెస్టు చేయకుండా బీజేపీ అడ్డుకుంటోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్‌ఎస్ ను బీజేపీ బ్లాక్ మెయిల్ చేస్తోందన్నారు. కేటీఆర్ అరెస్టు కాకుండా చూస్తున్నందుకు బీజేపీకి బీఆర్‌ఎస్ సహకరిస్తోంది. కార్ రేసులో కేటీఆర్ ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదు.. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎప్పుడు విదేశాల నుండి రప్పిస్తారు. బండి సంజయ్ శాఖ పనే కదా ఇది..? సారు రాగానే బొక్కలో వేస్తాం.. వారితో చీకటి ఒప్పందాలు చేసుకుని కాపాడుతున్నారు. ఉాగితాలు ఇచ్చి డ్రామాలు చేస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం ఏడాది వ్యవధిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, ఇందులో 11,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కూడా చేపట్టామని వెల్లడించారు. అంతేకాదు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా పూర్తిస్థాయిలో సేవా నిధులు అందించలేని స్థితికి రాష్ట్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం నెట్టివేసిందని విమర్శించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రూ.8 వేల కోట్ల పెండింగ్ బకాయిలు ఉండగా, తమ ప్రభుత్వం వచ్చాక వాటిని చెల్లించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను నిర్లక్ష్యం చేసిందని, దీని వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, పదోన్నతులు, బదిలీలను అమలు చేసినట్లు వివరించారు. రాహుల్ గాంధీ ఆశయాల మేరకు తెలంగాణ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎవరూ చేయలేని సాహసం చేసి, కులగణనను చేపట్టిందని ప్రకటించారు. వందేళ్లుగా జరగని కులగణనను సమర్థవంతంగా నిర్వహించి, సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం పాటుపడుతోందని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కులగణనను మరింత విస్తృతంగా అమలు చేస్తామని అన్నారు.కేసీఆర్‌పై తన విమర్శలను మరింత తీవ్రతరం చేసిన రేవంత్ రెడ్డి, ప్రజలు ఆయనను తిరస్కరించినప్పటికీ ఆయనలో మార్పు రాలేదని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓడిపోయినా, ప్రజల తీర్పును గౌరవించకుండా కేసీఆర్ కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రజా సేవను విడిచిపెట్టి ఫామ్ హౌస్ రాజకీయాల్లో మునిగిపోయారని, తెలంగాణ ప్రజలకు అతనిలో ఇక నమ్మకం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంతో పేగు బంధం తెంచుకొని పార్టీ పేరు కూడా మార్చుకోవడం రాజకీయ దివాళా తీయడమేనని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ప్రజలు వాటిని గమనించి మద్దతు ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు.

## కుంభమేళాపై వక్రబుద్ధి...

ప్రయాగ్‌రాజ్, ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా మరో రెండు రోజుల్లో ముగియనుంది. 45 రోజుల పాటూ సాగే ఈ కుంభమేళాలో ఇప్పటికే 60 కోట్ల మందికిపైగా భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. అయితే, మహాకుంభ్‌పై తప్పుదారి పట్టించే కంటెంట్ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. కొందరు దీనిపైనా దురుద్దేశ్య పూర్వక కథనాలు ప్రసారం చేపట్టారు. దీంతో వీటిపై అధికారులు చర్యలు చేపట్టారు. మహాకుంభ్‌పై తప్పుదారి పట్టించే కంటెంట్‌ను వ్యాప్తి చేసిన 140 సోషల్ మీడియా అకౌంట్స్‌పై కేసు నమోదు చేసినట్లు మహాకుంభ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వైభవ్ కృష్ణ వెల్లడించారు. ఆయా సోషల్ మీడియా ఖాతాలపై 13 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు. ఇక ఈ మహాకుంభమేళా ముగింపు రోజు ఫిబ్రవరి 26న జరగనున్న మహాశివరాత్రి పండుగకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆరోజు పెద్ద సంఖ్యలో జనం ప్రయాగ్‌రాజ్‌కు వస్తారని అంచనా వేసినట్లు చెప్పారు. ఈ మేరకు మహాకుంభ్ ప్రాంతంలో ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎంత మంది యాత్రికులు వచ్చినా పోలీసు యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. కాగా, పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13న ఈ మహాకుంభమేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26 శివరాత్రితో ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలివస్తున్నారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ కుంభమేళా ముగియనుంది.

### పీఎం కిసాన్ నిధులు విడుదల

న్యూఢిల్లీ,ఎంతగానో ఎదురు చూస్తున్న సమయం రైతులకు రానే వచ్చింది. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పీఎం కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం నిధులను మంజూరు చేశారు. ఈ పథకం కింద 19వ విడత పీఎం కిసాన్ నిధులను మోడీ బీహార్‌లోని భాగల్‌పుర్‌లో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. తాజాగా విడుదల చేసిన రూ.22వేల కోట్లతో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ పథకం కింద రైతులు ఏడాదికి రూ.6000 చొప్పున అందుకుంటున్నారు. ఈ మొత్తం ఒకేసారి కాకుండా మూడు సామాన వాయిదాలలో రూ.2000 చొప్పున రైతుల ఖాతాలో జమ చేస్తోంది కేంద్రం. ఈ పీఎం కిసాన్ 2019 ఫిబ్రవరి 24న ప్రారంభించింది. ఇప్పటివరకు 11 కోట్లమంది రైతులకు 18 వాయిదాల్లో

# వడివడిగా ఇక అమరావతి అడుగులు



అమరావతి,అమరాతి విషయంలో సిఎం జగన్ తప్పటడుగులు వేశారని కోర్టులు, కేంద్రం చెప్పినా జగన్ ప్రభుత్వం మాత్రం తప్పుదిద్దుకునే ప్రయత్నం చేయకపోవడంతో రాజధాని అన్నదఇ లేకుండా ఆంధ్రప్రదేశ్ ఐదేళ్ల పాటు అంధకారంలో మగ్గింది. ఇది ఓ మూర్ఖ చక్రవర్తి కారణంగానే ఇలా జిగిందని చెప్పుకోవాలి. విశాఖ రాజధాని అని చెబుతూ వచ్చి ప్రజలు నమ్మించే ప్రయత్నంలో విలాసవంతమైన భవనాలు నిర్మించుకున్నారు. అధికారంలోకిరా గానే ఐదేళ్ల క్రితమే ఆ పని చేసివున్నా ఈ పాటికి ఎపికి ఓ రాజధాని అనేది ఉండేది. విశాఖను కూడా రాజధాని చేసుకుంటే అడ్డుకునే వారు ఉండేవారు కాదు. కానీ మూడు రాజధానుల పేరుతో ఆడిన నాటకాలు ఎపి పురోభివృద్ధిని పూర్తిగా దెబ్బతీసాయి. రాజధాని అన్నది లేకుండా చేశాయి. అందుకే దానిని సరిదిద్దు కోవాలని అధికార టిడిపి సంకల్పించింది. కేంద్రం కూడా నిధులు సమకూరుస్తోంది. చంద్రబాబు రాకతో మళ్లీ అమరావతి పనుల్లో వేంగ పుంజుకుంది. పనులు ప్రారంభించడానికి ముమూర్తం కూడా కుదిరింది. త్వరగా పూర్తి చేయాలనే వివిధ పార్టీల నేతలు అభిప్రాయపడుతున్నారు. గత ఐదేళ్ల పాలపా కాలంలో జగన్ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మూడు రాజధానుల తో ప్రజలను గందరగోళంలోకి నెట్టేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా రాజధాని అమరావతి నిర్మాణానికి దోహదపడి ఉంటే బాగుండేది. అమరావతికి సంబంధించి చంద్రబాబు నాయుడు పట్టుదలతో ముందుకు సాగుతున్నారు. ఈ విషయాన్ని తేలికగా తీసుకోవద్దన్నారు. రాజధాని లేని రాజ్యం లాగా ఆంధ్రపద్రేవ్ కొనసాగడం ఎంతమాత్రం సరికాదన్నారు. గత ప్రభుత్వంపై కక్షతో ఇలాంటి కీలక విషయంలో తీసుకున్న నిర్ణయాలు ప్రజల భవిష్యత్‌ను అంధకారంలో పడేశాయని బాబు అన్నారు. అమరావతి కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచారు. రాజధానిగా తాము అమరావతికి కట్టుబడి ఉంటామని అన్ని పార్టీల నేతలు అన్నారు. అమరావతిని పక్కన పెట్టడంతో ఎపికి పెట్టుబడులు వెనక్కి పోయాయని టిడిపి నేతలు అన్నారు. రైతుల ఆందోళనతో జై అమరావతి నినాదం హోరెత్తినా జగన్ ఊనాడు ప్యాలెస్ నుంచి బయటకు రాలేదు. అమరావతే తమ అంతిమ లక్ష్యం అంటూ అక్కడి రైతులు, మహిళలు, కూలీలు ఉద్యమ పిడికిలి బిగించి, లక్ష్యాన్ని చాటారు. ఎన్ని అవమానాలు ఎదురైనా.. అడ్డంకులు కల్పించినా.. కేసులు పెట్టినా అడుగులు వెనకకు పడవంటూ తెగేసి చెప్పారు. రైతులు, మహిళలు దీక్ష చేపట్టి జగన్‌కు కనువిప్పు కలిగించారు. ఏకైక రాజధానిగా అమరావతినే కొనసాగించాలన్న డిమాండ్‌తో ఉద్యమిస్తున్న రైతులు, మహిళలు ఓ రకంగా విజయం సాధించారని చెప్పాలి.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పరిస్థితి ఏంటి?

హైదరాబాద్,ఎమ్మెల్సీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు కమలనాథులు.. గెలుపు అంత సులభం కాదు, ఓవర్ కాన్ఫిడెన్స్ పనికిరాదు అంటూ ఇటు అభ్యర్థులకు, అటూ కేడర్ కు దిశ నిర్దేశం చేస్తూ.. ఒక్కో ఓటరుకు, ఒక్కో ఇంచార్జ్‌ని నియమించి, పర్సన్ టూ పర్సన్ ఫార్ములాతో ప్రచారం హెూరెత్తిస్తున్నారు. ఎన్నికలు జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయ ఢంకా మోగించాలని పక్క ప్రణాళికలు రచించుకొని ముందుకు అడుగులు వేస్తోంది కాషాయ పార్టీ.. ఇంతకూ అనుకున్న లక్ష్యాన్ని బీజేపీ చేరుకుటుందా?

**ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్**

రాష్ట్రంలో ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. ప్రచార గడువు కూడా మరి కొద్ది గంటల్లో ముగియనుంది. అందుకే బీజేపీ పక్క వ్యూహం తో మూడు ఎమ్మెల్సీ స్థానాలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తోంది. ఒకవైపు ప్రచారంలో అగ్రనేతల జోరు కొనసాగుతోంది. మరోవైపు పట్టభద్రులు, ఉపాధ్యాయ సంఘాలతో ఆత్మీయ సమ్మేళనాలు కొనసాగిస్తూ జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో మూడు స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పెట్టుకున్న కాషాయ పార్టీ పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తోంది. ఇక్కడి వరకు బాగానే ఉన్నా అభ్యర్థులకు గ్రౌండ్ లెవల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు సహకరించడం లేదనే టాక్ వినిపిస్తోంది. అయితే అభ్యర్థులు మాత్రం గెలుస్తామనే ఓవర్ కాన్ఫిడెన్స్‌తో ఉన్నారంట.

**90 శాతం ఓటర్లను కలిసామంటున్న బీజేపీ**

రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల కోసం కమల దళం కుస్తీ పడుతోంది. రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకునేందుకు కేడర్ మొత్తం రంగంలోకి దిగింది. ఇప్పటికే దాదాపు 90 శాతం వరకు ఓటర్లను కలవడం పూర్తయినట్టుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇక ఎన్నికల సరళిపై రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇన్చార్జి సునీల్ బన్సల్ ఎప్పటికప్పుడు రాష్ట్ర నాయకత్వంతో పాటు, కేడర్ కు దిశ నిర్దేశం చేసుకొస్తున్నారు.

**ఒక్కొక్క ఓటరుని 3 నుంచి 4 సార్లు కలుస్తున్న కాషాయ సేన**

గెలుపు అనుకున్నంత సులభం కాదని, టఫ్ ఫైట్ ఉంటుందని, కష్టపడితేనే మూడు స్థానాల్లో గెలుస్తామని బన్సల్ తాను చేయించుకున్న సర్వే రిపోర్టులను బట్టి తేల్చి చెపుతున్నారంట. కావలిసింది ఓవర్ కాన్ఫిడెన్స్ కాదని, హార్డ్ వర్క్ ముఖ్యమని చెప్పుకొచ్చినట్లు సమాచారం. అందులో భాగంగానే ఒక్కొక్క ఓటరును మూడు నుంచి నాలుగు సార్లు నేరుగా ఫేస్ టూ ఫేస్ కలుస్తూ వారిని తమ వైపుకు తిప్పుకునేందుకు కాషాయ శ్రేణులు ప్రచారంలో బిజీ బిజీ గా ఉన్నారు. ఇక ప్రచారం గడువు ముగియనుండటంతో ప్రచారాన్ని మరింత జోష్ తో కొనసాగిస్తున్నారు.

**స్థానిక సంస్థలు, జీహెచ్ఎంసీ ఎన్నికలపై ప్రభావం**

ఈనెల 27న కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలతో పాటు వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం కాషాయ పార్టీ చెమటోడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం తామేనని చెప్పుకునే బీజేపీ నేతలకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు సవాల్ గా మారాయి. ఈ గెలుపే వచ్చే స్థానిక, జీహెచ్ఎంసి ఎన్నికలలో ప్రభావం చూపుతుందన్న




అంచనాల్లో నాయకత్వం ఉంది. అయితే పార్టీ అభ్యర్థులు మాత్రం ఓవర్ కాన్ఫిడెన్స్‌తో అత్యుత్సాహం ప్రదర్శిస్తుండటంపై కాషాయ శ్రేణులు గుర్రుగా ఉన్నాయి ఇదే అంశం బన్సల్ దృష్టికి వెళ్లడంతో అభ్యర్థులకు, ఇంచార్జీలకి, క్లాస్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

**మల్క కొమురయ్య గెలుపు ఖాయమైందని ధీమా**

అదలా ఉంటే ఇప్పటికే మల్క కొమురయ్య గెలుపు ఖాయమైందని కాషాయ శ్రేణులు అంచనా వేస్తున్నాయి. ఇక మిగిలిన రెండు స్థానాల్లో పోటీ గట్టిగానే ఉంటుందని, కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతను గనుక ఉపయోగించుకొని కష్టపడితే కచ్చితంగా ఆ రెండు స్థానాల్లో కూడా గెలుస్తామన్న ధీమాలో పార్టీ శ్రేణులు ఉన్నాయి. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమురయ్య పోటీ చేస్తున్నారు. ఈ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 25, 921 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. ఒక్కో ఓటర్ కు ఒక్కో కార్యకర్తను కాషాయ పార్టీ నియమించి జోరుగా క్యాంపెయిన్ చేస్తోంది. ఆయా ఉపాధ్యాయ సంఘాల నుంచి ఎదురయ్యే పోటీని తట్టుకుని విజయం సాధించాలని పార్టీ ప్లాన్ చేస్తోంది.

**పట్టభద్రుల సెగ్మెంట్లో 3,41,313 మంది ఓటర్లు**

ఇక కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి బరిలో ఉన్నారు. మొత్తం పట్టభద్రులు 3,41,313 మంది ఓటర్లు ఉన్నారు. ఈ స్థానంలో అంజిరెడ్డికి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. పోటీని దృష్టిలో పెట్టుకొని 25 మంది ఓటర్లకు ఒక ఇన్ చార్జిని నియమించి తమదైన శైలిలో పక్క ప్రణాళికలతో కమలనాథులు ప్రచారాన్ని ముమ్మరంగా చేస్తున్నారు.

**మండలిలో సంఖ్యా బలం పెంచుకోవాలని చూస్తున్న బీజేపీ**

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి సరోత్తం రెడ్డి పోటీ చేస్తున్నారు. కాగా ఎంపీలు, ఎమ్మెల్యేలు సన్నాహక సమావేశాల్లో పాల్గొని బీజేపీ క్యాండెట్లను గెలిపించాలని కోరుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు కళ్ల ముందు ఉన్నాయని.. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదని ఓటర్లకు వివరిస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వంపై అప్పుడే వ్యతిరేకత పెరిగిందని, ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా దాన్ని నిరూపించాలని కాషాయ పార్టీ గట్టిగా ప్లాన్ చేస్తోంది. మండలిలో సంఖ్యాబలం పెంచుకుని రానున్న అసెంబ్లీ ఎన్నికల నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తామే ప్రత్యామ్నాయం అనిపించుకోవాలని భావిస్తున్న కమలదళానికి టీచర్లు, గ్రాడ్యుయేట్లు ఎలాంటి ట్రీట్‌మెంట్ ఇస్తారో చూడాలి.

# మిర్చి రైతులకు కేంద్రం గుడ్‌న్యూస్...

అమరావతి,ఏపీలో మర్చిధరలు పడిపోవడంతో రైతుల్ని ఆదుకోవడానికి కేంద్రాన్ని చంద్రబాబు రంగంలోకి దించారు. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ కింద కేంద్రం కనీస ధరను రూ. రూ. 11,781 గా నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. క్వింటా మిర్చికి ఈ ధర వర్తిస్తుంది. ధరలు భారీగా పడిపోవడంతో రైతులు నష్టానికి అమ్ముకుంటున్నారు. ఇక నుంచి సాగు ఖర్చు.. అమ్మకపు వ్యయం మధ్య వ్యత్యాన్ని కేంద్రం చెల్లిస్తుంది.వ్యవసాయ ఉత్పత్తుల ధరలు బాగా పడిపోయినప్పుడు, రాష్ట్రాలు సాయం కోరితే మద్దతు ధర పథకాల పరిధిలోకి రాని వ్యవసాయ ఉత్పత్తులను కేంద్రం సేకరిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఆ నష్టాలను భరిస్తుంది. దీనికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ అని పేరు పెట్టారు. కేంద్రం గిట్టుబాటు ధర ప్రకటించే వాణిజ్యపంటల జాబితాలో మిర్చి చేర్చకపోవడం వల్ల మిర్చికి ఈ ఫథకాన్ని అమలు చేస్తున్నారు. ఎగుమతులు కేంద్రం చేతిలోనే ఉంటాయి కాబట్టి..ఎగుమతి విధానంపై కేంద్రం కొన్ని నిర్ణయాలు తీసుకుంటే డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. ఏపీలో దాదాపు 4 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే 1.40 లక్షల ఎకరాల్లో సాగు చేసినట్లుగా ప్రభుత్వ వర్గాలుచెబుతున్నాయి. ఎకరాకు రూ.లక్షన్నర నుంచి రూ.రెండు లక్షలు పెట్టుబడి ఖర్చులవుతాయి. ఓ ఏడాది క్వింటాల్ గరిష్టంగా రూ.26 వేల వరకు వెళ్లడంతో రైతులు ఈసారి కూడా అధిక ధరలు వస్తాయన్న భావనతో భారీగా సాగు చేశారు. 2024 మార్చి తర్వాత ధర రూ.20వేల నుంచి సగానికి పడిపోవడంతో రైతులు మళ్లీ ధరలు పెరుగుతాయనే ఆశతో కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్నారు. అప్పటి నుంచి ధరలు ఆశించిన స్థాయిలో



పెరగకపోవడంతో 30 లక్షల బస్తాలకు పైగా స్టోరేజీల్లోనే మిగిలిపోయింది. ఇప్పుడు పదిలక్షల బస్తాల కొత్త పంట కూడా వచ్చి చేరడంతో మొత్తంగా దాదాపు 40 లక్షల బస్తాలు కోల్డ్ స్టోరీజీల్లోనే ఉన్నాయి. ఈ కారణంగా కూడా ధరలు తగ్గుతున్నాయి. మిర్చి రైతులకు మేలు చేసేందుకు వారి పంటలకు సరైన ధర ఇప్పించేందుకు చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రుల్ని కలిశారు. తర్వాత రామ్మోహన్ నాయుడు, పెమ్మసానిచంద్రశేఖర్ వంటి వారు కేంద్ర వ్యవసాయశాఖతో నిరంతరం సంప్రదింపులు జరిపి.. మద్దతు ధరను ప్రకటించేలా చేయగలిగారు. ఈ నిర్ణయంతో ధరలు పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ఎగుమతలపై కేంద్రం విధించిన కొన్ని ఆంక్షలను తొలిగిస్తే డిమాండ్ పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ దిశగా కూడా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు చేస్తున్నారు.

# చేసిన అభివృద్ధిని విస్మరించి విమర్శలా..?



నిజామాబాద్, తెలంగాణకు విముక్తి దక్కినట్లే కాంగ్రెస్ పాలన నుంచి ముక్తి కలగాల్సి ఉందని బిఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత అభిప్రాయపడ్డారు. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణ ఆగమయ్యిందని అన్నారు. అభివృద్ధి వెనక్కి పోయిందన్నారు. ఆరు గ్యారెంటీలతో మభ్య పెట్టిన నేతలకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. మళ్లీ తెలంగాణను గాడిలో పెట్టడం కెసిఆర్‌తో మాత్రమే సాధ్యమని అన్నారు. ఇప్పుడు కెసిఆర్ యుద్ధం మొదలు పెట్టారని, ఆయన ఏ పని మొదుల పెట్టినా విజయం సాధించే వరకు వదలరని ఆమె ఆర్ఎన్ఎతో మాట్లాడుతూ అన్నారు. తెలంగాణ పురోగించినట్లే దేశం కూడా ముందుకు సాగాల్సి ఉందన్నారు. మోడీ పదేళ్ల పాలనలో దేశానికి ఒరిగిందేమి లేదని ఆమె అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేసి గుర్తింపు తీసుకుని వచ్చారని అన్నారు. తెలంగాణ బ్రాండ్ క్రియేట్ చేశారని అన్నారు. కానీ నేటి రేవంత ప్రభుత్వం కేసీఆర్‌పైనా బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల విమర్శలను రానున్న రోజుల్లో పార్టీ కార్యకర్తలే తిప్పికొట్టాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సింహం లాంటిదని ప్రజల గుండెల్లో ఎప్పుడు రారాజుగా నిలుస్తుందన్నారు. ఆనాటి అభివృద్ధి సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ కార్యకర్తలే తీసుకుని వెళ్లాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు. తెలంగాణ రైతాంగం కోసం కాళేశ్వరం లాంటి భారీ సాగునీటి ప్రాజెక్ట్‌లను నిర్మించి, కోటి ఎకరాలకు సాగునీరు అందించిందని అన్నారు. ఈ ప్రాజెక్టును సక్రమంగా వినియోగించుకోలేని నేతలు పాలకులుగా ఉన్నారని అన్నారు. రైతు బీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేస్తూ రైతన్నలకు అన్నం పెట్టిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. అయితే ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం రైతాంగానికి సున్నం పెడుతుందని ఎమ్మెల్సీ కవిత తీవ్రంగా మండిపడ్డారు. ఏటా కోటి ఉద్యోగాలు అంటూ మభ్యపెట్టి ఇప్పుడు మొహం చాటేస్తున్నారని మోఈపై విమర్శలు గుప్పించారు. ఈ విషయాలపై బీజేపీ నేతలను గ్రామాల్లో నిలదీయాల్సిన బాధ్యత తమ కార్యకర్తలపై ఉందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్ట్‌ను ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్మిచిందని, దీన్ని అడ్డుకునేందుకు ప్రతిపక్ష నేతలు ఎన్నో ప్రయత్నాలు చేశారన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ పూర్తికావడంతో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఇదే మల్లన్న సాగర్ నుంచి నిజాంసాగర్‌కు కాళేశ్వరం జలాలను మళ్లించి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం కెసిఆర్ ప్రణాళికలు రచించారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల నిజామాబాద్ కూడా లబ్ది పొందుతుందని భావించారని అన్నారు. ప్రాజెక్ట్‌ను పూర్తిచేసి తెలంగాణ రైతులకు గోదావరి జలాలతో పంటలు పండేవిధంగా చూశారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు దేశంలో ఎక్కడా జరగడం లేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అనేక పనులు చేసినప్పటికీ తెలంగాణలోని కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు విషం చిమ్మే కార్యక్రమం చేస్తున్నారని అన్నారు. తెలంగాణను అవమానించిన, నిధులు ఇవ్వకపోవడాన్ని రాష్ట్రంలోని బీజేపీ నేతలు అధిష్ఠానాన్ని ఎందుకు నిలదీయడం లేదని కవిత ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల జిల్లా వ్యవసాయరంగ ముఖచిత్రం మారిందని అన్నారు. రూ.300 కోట్లతో నిజాంసాగర్ ప్రాజెక్ట్ కాలువలను ఆధునికీకరించామని అన్నారు. కాళేశ్వరం ప్యాకేజీ 22 ద్వారా రూ.1500 కోట్లతో నాలుగు నియోజకవర్గాలకు 1 లక్ష 82 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు పనులు చేపట్టామని అన్నారు. మంజీరాపై రూ.476 కోట్లతో నాగమడుగు ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేశామన్నారు. ఇలా జిల్లాను వ్యవసాయ రంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసామని అన్నారు. కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ప్రజల పక్షాన పార్లమెంట్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం ఏ ఒక్కరికీ లేకపోయిందన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన కాకుండా దేశ ప్రజల సమస్యలపైన టీఆర్ఎస్ కేంద్రంనైన, ప్రధాని నరేంద్రమోదీనైనా నిలదీసేందుకు వెనకాడబోమని కవిత అన్నారు.

## 3 రోజులపాటు వైన్స్ షాపులు, బార్లు బంద్

హైదరాబాద్,తెలంగాణలోని మందు బాబులకు షాకింగ్ న్యూస్. రేపట్నుంచీ మూడు రోజులు పాటు వైన్స్ షాపులు, బార్లు క్లోజ్ చేయనున్నారు. ఫిబ్రవరి 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 27న సాయంత్రం 4 గంటల వరకు లిక్కర్ షాపులు మూసివేయనున్నారు. మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ లలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండగా.. నల్గొండ – ఖమ్మం – వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఫిబ్రవరి 27న జరగనున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా పోలింగ్ జరిగే ఉమ్మడి ఏడు జిల్లాల పరిధిలో మద్యం దుకాణాలు బంద్ అవుతాయి. ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు పోలింగ్ జరగనుండగా, మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనుంది ఈసీ. హైదరాబాద్ లోని కొన్ని ప్రాంతాల్లో మినహా మిగిలిన చోట మద్యం షాపులు యథాతథంగా తెరుచుకుంటాయి. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కారణంగా కేవలం కొల్లూరు, ఆర్సీ పురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ మూడు రోజులపాటు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులలో పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా మద్యం విక్రయించినా, మద్యం సరఫరా చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మద్యం షాపుల నిర్వాహకులను పోలీసులు హెచ్చరిం చారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధి లొని కొన్ని పోలీస్ స్టేషన్లు సైతం రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి వస్తాయని తెలిసిందే.

# గిన్నిస్ రికార్డ్డ దిశగా కుంభమేళా... భక్తుల విషయంలో కాదు!



ప్రయాగ్‌రాజ్:చివరిరోజు కూడా కావడంతో తాకిడి ఎక్కువగానే ఉండొచ్చని చెబుతున్నారు. మరోపక్క.. గిన్నిస్ రికార్డ్ దిశగా ఇక్కడ ఓ కార్యక్రమం జరగనుంది.ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జనవరి 13 నుంచి మహా కుంభమేళా జరుగుతున్న సంగతి తెలిసిందే. మానవ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో అన్నట్లుగా ఈ మహా కుంభమేళాకు ప్రపంచ వ్యాప్తంగా భక్తులు, పర్యాటకులు తరలి వస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటివరకూ పవిత్ర త్రివేణి సంగమంలో సుమారు 60 కోట్ల మందికి పైగా పుణ్యస్నానాలు ఆచరించినట్లు చెబుతున్నారు.ఈ నెల 26వరకూ ఈ మహాకుంభమేళా కార్యక్రమం కొనసాగనున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఈ నెల 26న మహాశివరాత్రి పర్వదినం రావడంతో భక్తుల రాక మరింత ఎక్కువగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. దీంతో.. చివరిరోజు కూడా కావడంతో తాకిడి ఎక్కువగానే ఉండొచ్చని చెబుతున్నారు. మరోపక్క.. గిన్నిస్ రికార్డ్ దిశగా ఇక్కడ ఓ కార్యక్రమం జరగనుంది.అవును... ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న కుంభమేళాకు ప్రపంచ వ్యాప్తంగా భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటివరకూ సుమారు 60 కోట్ల మందికి పైగా భక్తులు పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది! ఈ నేపథ్యంలోనే గిన్నీస్ రికార్డ్ లక్ష్యంగా పారిశుధ్య కార్మికులు క్లీన్ డ్రైవ్ ను నిర్వహించారు.ఇందులో భాగంగా... సుమారు 15 వేల మంది కార్మికులు చీపురు పట్టి ఈ క్లీన్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు, ప్రయాగ్ రాజ్ మేయర్, మహా కుంభమేళా ప్రత్యేక ఈవో పర్యవేక్షించారు. రికార్డుకు సంబంధించిన తుది నివేదిక మూడు రోజుల్లో వెలువడనున్నట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.కాగా... 2019లో ప్రయగ్ రాజ్ లో జరిగిన కుంభమేళాలో 10వేల మంది పారిశుధ్య కార్మికులు క్లీన్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈసారి 15వేల మంది పారిశుధ్య కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు!

## బయో ఫార్మా రంగంలో భారీగా పెట్టుబడులు

హైదరాబాద్,అమెరికాలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ హైదరాబాద్ లో తమ న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించింది. హైటెక్ సిటీ సమీపంలో ని అమ్జెన్ ఆఫీసు ప్రాంగణంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్ బాబు అమ్జెన్ ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో అమ్జెన్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాబర్ట్ ఎ. బ్రాడ్‌వే, అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్, అమ్జెన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గుల్లపల్లి, అమ్జెన్ ఇండియా ప్రతినిధి సోమ్ చటోపాధ్యాయ, తదితరులు పాల్గొన్నారు.2025 నాటికి కంపెనీ విస్తరణలో భాగంగా 200 మిలియన్లు (దాదాపు రూ.1600 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు

# ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి..

హైదరాబాద్,కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం జరిగింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటి వాటాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్ జలసౌధలో సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శితో బోర్డు ఛైర్మెన్ సమావేశానికి హాజరయ్యారు.ప్పటికే ఏపీ ఎక్కువ నీటిని వినియోగించుకున్నందన్న తెలంగాణ శ్రీశైలం నుంచి ఏపీ నీటి వినియోగాన్ని పూర్తిగా ఆపాలని డిమాండ్ చేసింది. నీటి అవసరాలపై ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలన్న కేఆర్ఎంబీ సాగర్ కింద పంటల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ప్రస్తుత ఏడాది కృష్ణా జలాల్లో తెలంగాణకు 131, ఆంధ్రప్రదేశ్ కు 27 టీఎంసీలు మిగిలి ఉన్నాయని ఇటీవల బోర్డు తేల్చింది. ఈ నెల11 వ తేదీ వరకు నాగార్జున సాగర్?లో 510 అడుగుల పైన 63, శ్రీశైలంలో 834 అడుగుల పైన 30 టీఎంసీల నీరు మిగిలి ఉంది. రెండు జలాశయాల్లో నీటి నిల్వలు, జూన్ – జూలై వరకు




తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ ఔట్ లెట్ల నుంచి నీరు తీసుకునే ప్రణాళిక వివరాలు ఇవ్వాలని రెండు రాష్ట్రాలను ఇప్పటికే బోర్డు కోరింది. అటు ఆంధ్రపదేశ్ ఎక్కువ నీటిని ఉపయోగించుకుంటోందని, తెలంగాణ ప్రభుత్వం బోర్డు కేంద్ర ప్రభుత్వానికి కొన్ని రోజులు క్రితం ఫిర్యాదు చేసింది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com